## తెలుగు పంచాంగం 10/3/2025,సోమవారం



సమయాలు:
సూర్యోదయం: ఉదయం 6:31
సూర్యాస్తమయం: సాయంత్రం 6:21
చంద్రోదయం: మధ్యాహ్నం 3:09
చంద్రాస్తమయం: మార్చి 11, 2025 ఉదయం 4:32
పంచాంగం:
మాసం: ఫాల్గుణము
పక్షం: శుక్ల పక్షం
తిథి:
ఏకాదశి: మార్చి 9 ఉదయం 7:45 నుండి మార్చి 10 ఉదయం 7:44 వరకు
ద్వాదశి: మార్చి 10 ఉదయం 7:45 నుండి మార్చి 11 ఉదయం 8:14 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 7:49 నుండి 9:18 వరకు
యమగండం: ఉదయం 10:48 నుండి 12:18 వరకు
దుర్ముహూర్తం:
మధ్యాహ్నం 12:42 నుండి 1:29 వరకు
మధ్యాహ్నం 3:05 నుండి 3:53 వరకు
వర్జ్యం: ఉదయం 8:14 నుండి 9:53 వరకు
శుభ సమయాలు:
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 నుండి 12:42 వరకు
అమృతకాలం: సాయంత్రం 6:12 నుండి 7:52 వరకు.

## బండారి లక్ష్మణ్ కు ఘనంగా నివాళి



**మహబూబ్ నగర్,మార్చి 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ తండ్రి లక్ష్మణ్ స్వర్గస్తులైనారు . మహబూబ్ నగర్ ఏనుగొండ లో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి వారి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన సేవభూషణ్ అవార్డుగ్రహిత పాలమూరు స్వచ్ఛంద సేవకుడు,డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ తో పాటు ప్రణీత్, హరినాథ్, ఆనంద్ గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీరామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు



**కడ్తాల్,మార్చి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో ప్రకృతి రమణీయ కొండల మధ్య వెలసిన శ్రీ రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో కౌన్సిలర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు కోర్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల అధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం లీలా లక్ష్మారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు యాగశాల ప్రవేశం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహ వచనం, మంటప రాధన, అగ్ని ప్రతిష్ట, దీపారాధన, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామ భజన బృందం గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం



**ఘట్‌కేసర్, మార్చి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగులపల్లి శ్రీనివాస్ పిలుపుమేరకు సింగారంలో శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు మేడ్చల్ అసెంబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్రి మహేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఇతర ప్రముఖులతో కలిసి పూజా కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పై కాయితీ విజయ్ కుమార్ రెడ్డి ఘాటు విమర్శలు



**కల్వకుర్తి, మార్చి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేరుగా కనిపించినప్పటికీ, భావాలు ఒకటేనని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఈ విషయాన్ని స్పష్టంగా చూపించాయని అన్నారు. విజయం తర్వాత బీజేపీ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా మారాయని, బీజేపీ ప్రజల కోసం కాకుండా, కేవలం ఓట్ల కోసం మాత్రమే పోరాడుతుందని విమర్శించారు. ఉప ఎన్నికల సమయంలో సత్తా చాటుతామని చెప్పిన బీఆర్ఎస్, మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక చోట కూడా పోటీ చేయకపోవడం రహస్య ఒప్పందానికి సంకేతమని ఆరోపించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌పై పోరాటం చేసి, బీజేపీకి ఓట్లు వేయించిందని, భవిష్యత్తులో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోరాటం ద్వారా బీజేపీని భూస్థాపితం చేయడం ఖాయమని విజయ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో బలమైన పోరాటానికి సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి





**వనపర్తి,మార్చి 09 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముత్తుకృష్ణ గురుస్వామి ప్రారంభించబోతున్న సిరి గణపతి పూజ ప్రోడాక్ట్స్ ఆయుర్వేదిక్ ప్రోడక్ట్స్ వ్యాపరసంస్థ పూజా కార్యక్రమాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ముత్తు కృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రాజస్థాన్ నుండి వచ్చేసి వనపర్తిలో స్థిరపడి కొత్తగా వివేకానంద చౌరస్తాలో నూతనంగా ప్రారంభించిన బాలాజీ రమేష్ స్వీట్ హౌజ్ సందర్శించి యజమానులు రమేష్ బండారి,శివరతన్ బండారిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.తర్వాత వారి సంప్రదాయం ప్రకారం నిరంజన్ రెడ్డిని సన్మానించి తమ ఆప్యాయతనుచాటుకొన్నారు.అదేవిధంగా పీర్లగుట్ట తిరుపతయ్య కుమారుణ్ణి వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులనుఆశీర్వదించారు.నిరంజన్ రెడ్డివెంట వాకిటి శ్రీధర్, నందిమల్అశోక్, నరసింహ,సురేందర్,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రభుత్వం

**-రాష్ట్ర కమీషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలి**
**-ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి**



**హైదరాబాద్,9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషన్ ను తక్షణమే నియామించాలని ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సైదాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (2005) రాష్ట్ర కమిషన్ పదవికాలం ముగిసి రెండు సంవత్సరాలవుతున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహారిస్తోందని,దీంతో చట్టం నిరుగారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కమిషన్ ఏర్పాటు చేయకపోవడంతో దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయన్నారు.సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు దరఖాస్తు దారులు కోరిన సమాచారాన్ని గడువులోపల సమాచారాన్ని అందిచడంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందన్నారు.ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందకపోవడంతో చట్టం పై ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందన్నారు.చట్టాన్ని పక్కాగా, పారదర్శకంగా అమలు అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కమిషన్ ఏర్పాటు చేయకపోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని,సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్నటువంటి వజ్రాయుధం లాంటి చట్టాన్ని ప్రజలకు చట్టంపై నమ్మకం కలిగేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మామిళ్ళపల్లిలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ



**ఉప్పునుంతల, మార్చి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తుల కోసం మౌలిక వసతులు, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్శనలో ఇతర ప్రముఖులు కూడా పాల్గొని వేడుకల సన్నాహాలు పర్యవేక్షించారు. భక్తుల ఆసక్తి కేంద్రంగా మారిన ఈ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేందుకు గ్రామస్థులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## శ్రీ బండ మల్లన్న దేవాలయం బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మార్చి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నందిగామ మండలంలోని దేవుని మామిడిపల్లి గ్రామంలో శ్రీ బండ మల్లన్న దేవాలయం బ్రహ్మోత్సవాల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నరసప్ప గూడమాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్,కొమ్ము కృష్ణ,నవీన్ గౌడ్, దర్శన్,అనిల్ రెడ్డి,శేఖర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం



**ఘట్‌కేసర్, మార్చి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగులపల్లి శ్రీనివాస్ పిలుపుమేరకు సింగారంలో శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు మేడ్చల్ అసెంబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్రి మహేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఇతర ప్రముఖులతో కలిసి పూజా కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల నడుమ ఈదమ్మ మాంధాత బ్రహ్మోత్సవాలు



**కల్వకుర్తి, మార్చి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఈదమ్మ మాంధాత బ్రహ్మోత్సవాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాంధాత అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు. అమ్మవారి ఆలయ సమీపంలో భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వేడుకల్లో శివ, గణేష్, రాము, బంగారి వెంకటేష్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొని భక్తులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

